


# INB టైమ్స్

తెలుగు దినపత్రిక

మేము సామాన్యుడు వైపు






Published from:TELANGANA | EDDITOR:G RAJESH | సోమవారం :23-12-2024 | Inbtimes.com | సంపుటి:3 సంచిక:205 పేజీలు:4

WWW.INBTVNEWS.COM | PUBLISHED FROM HYDERABAD,KHAMMAM,WARANGAL,MEDAK,MAHABUB NAGAR,NALAGONDA,KARIM NAGAR | Email:inbtimes@gmail.com


# ప్రభుత్వ పథకాలను అధికారులు ప్రజలకు చేర్చాలి








మిగతా 2వ పేజీ లో

## వేర్ ఈజ్ శ్రీధర్ వర్మ.. ఇంతకీ పార్సిల్లో వచ్చిన ఆ డెడ్ బాడీ ఎవరిది..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22 : రెండు రోజుల క్రితం పార్సిల్లో వచ్చిన డెడ్బాడీ ఎవరిది అన్నది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే.. పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది..ఈ కేసును సవాల్ గా తీసుకున్న పోలీసులు..దర్యాప్తును ముమ్మరం చేశారు..

## గ్యాస్ ట్యాంకర్ ట్రక్కు ఢీ.. 40 వాహనాలు అగ్నికి ఆహుతి..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ జైపూర్ డిసెంబర్ 22: 11 మంది సజీవ దహనం.. భయంకరమైన రాజస్తాన్ లోని జైపూర్ నుంచి అజ్మీర్ వెళ్లే హైవేపై శుక్రవారం ఉదయం ఘోర ప్రమదం జరిగింది. ఉదయం 6 గంటల సమయం కావడంతో రద్దీ తక్కువగా ఉంది. వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ, ఒక్కసారిగా కిలోమీటరు మేర మంటలు చెలరేగాయి.

## హాస్టల్లో విద్యార్థిని కోసం గాలింపు.. పై అంతస్థుకి వెళ్లే చూసేసరికి



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22 : జిల్లా కలెక్టర్.. ఎస్పీతో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉండే అత్యంత్య సురక్షిత ప్రాంతం అది. పరివర్తన పేరుతో ప్రభుత్వం హాస్టల్ను నడుపుతోంది. ఆ హాస్టల్ పై అంతస్థులో రెండు రోజుల క్రితం ఒక విద్యార్థిని తీవ్ర రక్తస్రావంతో పడిపోయింది. ఆ పక్కనే శిశువు పడి ఉంది. ఆ విద్యార్థిని కోసం గాలిస్తూ తోటి స్నేహితులపై అంతస్తుకి వెళ్లే సరికి అక్కడి పరిస్థితి చూసి ఖంగుతిన్నారు.

## భయం.. భయం.. ప్రకాశం జిల్లాలో మరోసారి భూకంపం..



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22: 24 గంటల వ్యవధిలోనే..ప్రకాశం జిల్లాలో మరోసారి భూమి స్వల్పంగా కంపించింది. ముండ్లమూరులో ఈ రోజు ఉదయం 11గంటల ప్రాంతంలో ఒక సెకను పాటు భూమి కంపించినట్టు గుర్తించారు. ముండ్లమూరుతో పాటు మారెళ్ళ, సింగన్నపాలెం గ్రామాల్లో భూమి స్వల్పంగా కంపించింది.

## పార్లమెంటు చిన్న పోయింది



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22 : ఇది శీతాకాలపు సమావేశం వాతావరణం కూడా చల్లగా ఉంది 2024 తుదిఘట్టంలో ఉన్నాం. కొత్త శక్తితో 2025 కి ఆహ్వానం పలికేందుకు యావద్దేశం ఉత్సాహంతో ఎదురు చూస్తున్నది. ఈ పార్లమెంటు సమావేశాలు ఎన్నో విధాలుగా ప్రాధాన్యతను సంచరించుకున్నాయి. ప్రధానమైనది ప్రజాస్వామ్యానికి ఇది ఎంతో ఉత్తేజిత క్షణం. శీతాకాల పార్లమెంటు సమావేశాలు తొలి రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోటి నుంచి వచ్చిన మధురభాషణమిది. ఈ నవనవోన్వేష ఉత్సాహ భర్త సంకల్పం చివరికి ఏమైంది. కిందటి నెల 25 ముగిసిన సమావేశాలు సాధించిన పరమార్థం ఏమిటి 21 రోజులపాటు ఉభయసభలు జరిగాయి. కానీ ఏం జరిగింది ఏం జరిగింది

## అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

### హీరో అర్జున్ వైఖరి పై అసెంబ్లీలో వ్యాఖ్యానించిన తెలంగాణ సీఎం రేవంత్



మిగతా 2వ పేజీ లో

ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22 : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఒప్పుకోం తొక్కిసలాట లోను కొడుకు చేయి వదలని తల్లి మృతురాలి కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదు. వ్యాపారం చేసుకోండి డబ్బులు సంపాదించుకోండి ప్రభుత్వం నుంచి రాయితీలు ప్రోత్సాహకరాలు తీసుకోండి షూటింగ్ కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు అని సినిమా ప్రముఖులను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## తండ్రి రాసిన మరణశాసనం...



ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22 : తండ్రి రాసిన మరణశాసనం.. సుపారీ ఇచ్చి కొడుకు హత్య చిత్తూరు పుంగనూరులో దారుణం చోటు చేసుకుంది. కొడుకు వేధింపులు భరించలేక సుపారీ ఇచ్చి హత్య చేయించాడు తండ్రి. బోయకొండకు వెళ్లే మార్గంలో లక్ష్మీపురం అటవీ ప్రాంతంలో స్థానికులు గుర్తు తెలియని శవాన్ని గుర్తించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఆ తర్వాత జరిపిన దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. మృతుడు మదనపల్లె మండలం దిగువ మామిడి గుంపలపల్లికు చెందిన 36 ఏళ్ల సోమశేఖర్ రెడ్డిగా గుర్తించారు. సోమశేఖర్ రెడ్డి. మరో పెళ్లి చేయాలని ఒత్తిడి చేస్తున్నాడు. డబ్బుల కోసం తల్లిదండ్రులతో తరుచూ గొడవపడుతున్నాడు. వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. ఈ వేధింపులు తాళలేక 40 వేల రూపాయల సుపారీ ఇచ్చి సోమశేఖరన్ను హత్య చేయించాడు తండ్రి గంగుల రెడ్డి 15 రోజుల క్రితం పథకం ప్రకారం సోమశేఖర్ రెడ్డిని బోయకొండ అటవీ ప్రాంతంలో హతమార్చారు అమర్, రమేష్ అనే యువకులు. కొడుకు హత్యకు సుపారీ ఇచ్చిన తండ్రి గంగుల రెడ్డితోపాటు అమర్, రమేష్ అనే యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు




# భయం.. భయం.. ప్రకాశం జిల్లాలో మరోసారి భూకంపం..



మొదటి పేజీ తరువాయి : నిన్న ఉదయం 10.30 గంటలకు దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు మండలాల్లోని పలు గ్రామాల్లో రెండు సెకన్లపాటు కంపించినట్టు గుర్తించారు. నిన్న కంపించిన ముండ్లమూరులోని స్కూల్లో విద్యార్థులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్ళల్లో ఉన్న ప్రజలుభూ ప్రకంపనాలను గుర్తించి రోడ్లపైకి వచ్చారు. ఈ ప్రకంపనలు స్వల్పంగా ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదు. ముండ్లమూరు మండలంలోని శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, వేంపాడు, ముండ్లమూరు గ్రామాల్లో ప్రకంపనలు గుర్తించారు. అలాగే తాళ్ళూరు మండలం గంగవరం, తాళ్లూరు, రామభద్రపురంలలో స్వల్పంగా భూమి కంపించింది. కురిచేడు, దర్శి మండలాల్లో అక్కడక్కడ భూమి కంపించినట్టు చెబుతున్నారు. తిరిగి ఆరోజు ముండ్లమూరు, సింగన్నపాలెం, మారెళ్ళ గ్రామాల్లో ఒక సెకనుపాటు భూమి కంపించడంతో జనం ఆందోళన చెందుతున్నారు. కారణాలను గుర్తించాలని అధికారులను కోరుతున్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయో అంచనా వేయాలని, ఎలాంటి ప్రమాదం లేకుంటే ప్రజలకు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉందంటున్నారు. గ్రానైట్, ఇసుక తవ్వకాలే కారణమా.. ప్రకాశం జిల్లాలో గ్రానైట్ తవ్వకాలు, ఇసుక అక్రమ రవాణా కారణంగా భూగర్భజలాలు అడుగంటి పోవడం, లోతుగా తవ్వకాలు జరగడం వల్ల ఈ ప్రాంతాల్లో తరచుగా భూమి కంపిస్తున్నట్టు భావిస్తున్నారు. చీమకుర్తి నుంచి బల్లికురవ వరకు గ్రానైట్ నిక్షేపాల కోసం వందల అడుగుల లోతు భూమిని తవ్వేస్తున్నారు. అలాగే దర్శి నియోజకవర్గం ముండ్లమూరు, తాళ్ళూరు మండలాల్లో వాగులు, ఇసుక నేలల్లోఅక్రమంగా నిబంధనలను అతిక్రమించి ఇసుకను తోడేస్తున్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో వరుస తుఫాన్ల కారణంగా వర్షాలు పడుతుండటంతో ఈ ప్రాంతాల్లోని భూమి పొరల్లో సర్దుబాటు కారణంగా ఈ ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయన్న అనుమానాలు ఉన్నాయి. ప్రస్తుతం దర్శి నియోజకవర్గం పరిధిలోని ముండ్లమూరు, తాళ్ళూరు మండలాల్లో చోటు చేసుకున్న భూ ప్రకంపనలు స్వల్పంగా ఉండటంతో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

# హాస్టల్లో విద్యార్థిని కోసం గాలింపు.. పై అంతస్థుకి వెళ్లే చూసేసరికి



మొదటి పేజీ తరువాయి : తోటి విద్యార్థినికి డెలివరీ అయినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని హాస్టల్ చెప్పారు. పై అంతస్తుకు చేరుకున్న హాస్టల్ వార్డెన్ ఈ విద్యార్థినిఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత పూర్తి విచారణ చేపట్టారు. ప్రకాశం జిల్లా దర్శి మండలానికి చెందిన 18 ఏండ్ల యువతి హాస్టల్లో ఉంటూ బీఫార్మసీ సెకండ్ ఇయర్ చదువుతోంది. గుంటూరు సమీపంలోని కాలేజికి ప్రతి రోజూ వెళ్లి వస్తుంటుంది. ఈ యువతికి అదే గ్రామానికి చెంది వరుసకు బావ అయిన యువకుడితో ప్రేమ వ్యవహారం ఉంది. గత ఏడేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆ యువకుడు పెళ్లి చేసుకుంటానని ప్రమాణం కూడా చేశాడు. ఈ క్రమంలోనే కొద్దీ రోజుల క్రితం సెలవులకని ఇంటికి వెళ్లిన యువతి.. ఆ యువకుడితో శారీరకంగా కలిసింది. ఆ తర్వాతే ఆమె గర్భం దాల్చింది. అయితే ఈ విషయం ఎవరికి చెప్పకుండా హాస్టల్ కు వచ్చి ఎప్పటిలాగే కాలేజ్కు వెళ్తుంది. కొద్దీ రోజుల క్రితం హాస్టల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొంది. అయితే రెండు రోజుల క్రితం అధిక రక్త స్రావం కావడంతో పై అంతస్థుకి వెళ్లిపోయింది. అక్కడే డెలివరీ అయినట్లు ఆ యువతి విచారణలో భాగంగా చెప్పింది. మా గురించి సహాయం వెంటనే ఈ విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పి వారిని ఆసుపత్రికి పిలిపించారు. అయితే ఆసుపత్రిలో ఉన్న తమ బిడ్డను చూసుకొని తల్లిదండ్రులు బోరున విలపించారు. ఆ యువకుడి పేరు తెలుసుకొని అతనితో పెళ్లి చేసేందుకు పెద్ద మనుషులతో మాట్లాడారు. అయితే పోలీసులు మాత్రం కేసు నమోదు చేశారు. మరో వైపు హాస్టల్ వార్డెన్ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. విద్యార్థిని గర్భం దాల్చిన కనుక్కోలేకపోవడంపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలంటూఆదేశించారు. ఈ ఘటన కలకలం రేపింది.మా గురించి సహాయం వెంటనే ఈ విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పి వారిని ఆసుపత్రికి పిలిపించారు. అయితే ఆసుపత్రిలో ఉన్న తమ బిడ్డను చూసుకొని తల్లిదండ్రులు బోరున విలపించారు. ఆ యువకుడి పేరు తెలుసుకొని అతనితో పెళ్లి చేసేందుకు పెద్ద మనుషులతో మాట్లాడారు. అయితే పోలీసులు మాత్రం కేసు నమోదు చేశారు. మరో వైపు హాస్టల్ వార్డెన్ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. విద్యార్థిని గర్భం దాల్చిన కనుక్కోలేకపోవడంపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలంటూఆదేశించారు. ఈ ఘటన కలకలం రేపింది.

# వేర్ ఈజ్ శ్రీధర్ వర్మ.. ఇంతకీ పార్సిల్లో వచ్చిన ఆ డెడ్ బాడీ ఎవరిది..



మొదటి పేజీ తరువాయి : అయితే.. అసలేం జరిగింది? ఎవరి శ్రీధర్ వర్మ? రెండు రోజుల పోలీసుల విచారణలో ఎలాంటి పురోగతి ఉందనే విషయంలోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం యెండగండిలో పార్సిల్ కేసులో నిందితుడు శ్రీధర్ వర్మ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇంటి నిర్మాణం కోసం దాతలసాయం కోరింది తులసి.అయితే ఆమె ఇంటికి సామాగ్రి పేరుతో డెడ్బాడీ పార్సిల్ వచ్చింది. ఈ విషయాన్ని తులసి చెల్లెలు రేవతి భర్త, మరిది శ్రీధర్ వర్మకు చెప్పింది. ఏం చేయాలని ఆలోచించిన శ్రీధర్ వర్మ డెడ్బాడీని మాయం చేద్దామని మామ రంగరాజుకు చెప్పాడు. అయితే తులసి మాత్రం డెడ్బాడీ సమాచారాన్ని పోలీసులకు అందించింది. విషయం పోలీసులకు తెలియడంతో శ్రీధర్ వర్మ ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. మా గురించి సహాయం మరో ఆసక్తికర విషయం ఏంటంటే డెడ్బాడీతో పాటు పార్సిల్లో ఓ లేఖ లభ్యమైంది. తాను గతంలో ఇచ్చిన మూడు లక్షల రూపాయలబాకీని వడ్డీతో చెల్లించాలన్నది లేఖ సారాంశం. బాకీ వడ్డీతో కోటి 30 లక్షల రూపాయలు అయ్యింది.. అది ఇవ్వకపోతే ఇబ్బందులు పడతారంటూ ఆ లెటర్లో రాసి ఉంది. ఈ లేఖ శ్రీధర్ వర్మ చేతిరాతతో పోలి ఉండటంతో అనేక అనుమానాలకు దారితీస్తోంది. దీంతో పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు. ఈడెడ్ బాడీ ఎవరిది? ఎక్కడి నుంచి తెచ్చారు. పార్సిల్ ఎవరు. పంపించారు అనేది పెద్ద మిస్టరీగా మారింది. శ్రీధర్ వర్మను అదుపులోకి తీసుకుంటే అన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందంటున్నారు పోలీసులు. శ్రీధర్ వర్మ సిమ్ కార్డుతో పాటు ఫోన్లను సైతం మారుస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ప్రభుత్వ పథకాలను అధికారులు ప్రజలకు చేర్చాలి



మొదటి పేజీ తరువాయి : ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తీసుకుని ముందుకు వెళ్లాలి ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామిక విత్త కార్యచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం ఎస్ హెచ్ జి సభ్యుల తలసరి ఆదాయం పెంచాలి సీఎం చంద్రబాబు ప్రభుత్వ ఆలోచనల విధానాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరంగా ఉండాలని మన ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశలో అనేక చర్యలు చేపడుతున్నాం, అవి ప్రజలకు తెలియాలి ఆ పథకాల విషయంలో లబ్ధిదారులకు సహకరించాలి. ఒక సమస్య ఎలా పరిష్కారం అవుతుందో వారికి తెలియాలి. మానవీయ కోణంలో వారికి అండగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు ఆయా పథకాలను ప్రజలకు దగ్గరగా తీసుకొని వెళ్లాలని సూచించారు రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి చెల్లెలా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్ యు లక్ష్యానికి అనుగుణంగా సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు ఇందుకోసం అన్ని ఎస్హెచ్జీలను వాటి ఆదాయ బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు. ఏడాదికి ఒక లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్లాకృతిగా లక్ష నుంచి పది లక్షల వరకు వచ్చేలాగపతి, పది లక్షల పైన సంపాదించే మైక్రోకన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, కోటి కన్న ఎక్కువ అర్జిస్తే మీడియం క్యాటగిరి లకు విభజించాలనుకున్నారు. అలాగే వ్యవసాయం పరిశ్రమలు సేవా రంగం వారిగా ఆదాయ వివరాలు ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎం ఎస్ ఎం ఈలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సహకాలతో ఆయా సంఘాలకు లబ్ధి చేగోడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎం ఎస్ ఎం ఈ రిజిస్ట్రేషన్లు అయిన చేయాలనుకున్నారు డ్రోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కామర్స్ ప్లాట్ఫామ్ లను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేథం అయ్యేలా స్వయం సహాయక బృంద సభ్యులను శిక్షణ అందించాలని చెప్పారు హెచ్ జి సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయ మార్గాలు రాష్ట్ర ప్రభుత్వంవిభజించాలని సూచించారు. ఏడాదికి ఒక లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్లాకృతిగా లక్ష నుంచి పది లక్షల వరకు వచ్చేలాగపతి, పది లక్షల పైన సంపాదించే మైక్రో, 50,0000కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, కోటి కన్న ఎక్కువ అర్జిస్తే మీడియం క్యాటగిరి లకు విభజించాలనుకున్నారు. అలాగే వ్యవసాయం పరిశ్రమలు సేవా రంగం వారిగా ఆదాయ వివరాలు ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎం ఎస్ ఎం ఈలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సహకాలతో ఆయా సంఘాలకు లబ్ధి చేగోడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎం ఎస్ ఎం ఈ రిజిస్ట్రేషన్లు అయిన చేయాలనుకున్నారు డ్రోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కామర్స్ ప్లాట్ఫామ్ లను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేథం అయ్యేలా స్వయం సహాయక బృంద సభ్యులను శిక్షణ అందించాలనిహెచ్ జి సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయ మార్గాలు రాష్ట్ర ప్రభుత్వం.

# గ్యాస్ ట్యాంకర్ ట్రక్కు ఢీ.. 40 వాహనాలు అగ్నికి ఆహుతి..



మొదటి పేజీ తరువాయి : అక్కడ ఏమి జరిగిందో అర్థం అయ్యే సరికే మంటలు చాలా వాహనాలకు వ్యాపించాయి. అంతేకాదు ఆ మంటలు రోడ్డు పక్కన ఉన్న ఫ్యాక్టరీని చుట్టుముట్టాయి. కొద్దిసేపటికే చుట్టుపక్కల ప్రాంతాల్లో హాహాకార కేకలు మిన్నంటాయి. ఏం జరిగిందో జనాలకు అర్థమయ్యే సరికే ప్రాంతమంతా అగ్నిగుండంగా మారింది. కార్లలో కూర్చున్న వారు క్షణాల్లోనే దగ్ధం అయ్యారు. క్రమంగా హైవేపై వెళ్లే వాహనాలకు ఈ అగ్ని వ్యాపించింది. అసలు మంటలు ఎలా చెలరేగాయి అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందరు తమ ప్రాణాలు కాపాడుకునే పనిలో పడ్డారు. ఎలాగోలా పోలీసు అడ్మినిస్ట్రేషన్ కు ఈ ప్రమాదం గురించి సమాచారం అందించారు. రంగంలోకి దిగవ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకునిరంగంలోకి దిగన సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఘోర ప్రమాదంలో ఇప్పటి వరకు 11 మంది చనిపోయారు. వాస్తవానికి జైపూర్-అజ్మీర్ హైవేపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముందు.. నింపిన ట్యాంకర్ అజ్మీర్ నుంచి జైపూర్ వైపు వస్తోంది. ఈ క్రమంలో ట్యాంకర్ యూ టర్న్ తీసుకుంది. కొన్ని వాహనాలు నిలిచి దారి కోసం చూస్తున్నాయి. ఇంతలో జైపూర్ నుంచి లోడ్తో కూడిన లారీ వస్తూ ట్యాంకర్ను ఢీకొట్టింది. లారీ ఢీ కొనడం వల్ల ట్యాంకర్ నుంచి గ్యాస్ లీకైంది. గ్యాస్ ద్రవ రూపంలో లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. గ్యాస్ వేగంగా వ్యాపించడంతో మంటలు కూడా అంతే వేగంగా వ్యాపించి చుట్టుపక్కలమంటలు చుట్టుముట్టాయి. 40కి పైగా వాహనాలు అగ్నికి ఆహుతి జైపూర్-అజ్మీర్ హైవేపై కొన్ని సెకన్ల వ్యవధిలో మంటలు ఒక్కొక్కటిగా 40 కార్లను చుట్టుముట్టడంతో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. తొలుత 200 మీటర్ల విస్తీర్ణంలో మంటలు వ్యాపించగా, తర్వాత దాదాపు కిలోమీటరు మేర మంటలు వ్యాపించాయి. వాహనాల్లో కూర్చున్న వ్యక్తులు వాహనాల తలుపులు తెరిచి పరుగులు తీశారు. మంటలు అంటుకున్నాయి. ఈ ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతానికి కేవలం 100 మీటర్ల దూరంలోనే ముడి చమురు పైప్లైన్ వెళుతోంది.

# అర్జున్ ది బాధ్యత రాహిత్యమే




మొదటి పేజీ తరువాయి : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఒప్పుకోం తొక్కిసలాట లోను కొడుకు చేయి వదలని తల్లి మృతురాలి కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదు. వ్యాపారం చేసుకోండి డబ్బులు సంపాదించుకోండి ప్రభుత్వం నుంచి రాయితీలు ప్రోత్సాహకరాలు తీసుకోండి షూటింగ్ కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు అని సినిమా ప్రముఖులను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తాను కుర్చీలో ఉన్నంతవరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై చర్చ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతరహితంగా వ్యవహరించారని ఆరోపించారు. 11 రోజుల వరకు బాధ్యత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లి పరామర్శించలేదన్నారు. ఒక్కరోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే ఇంటికి పరామర్శాలకు క్యూ కట్టారని చెప్పారు. అల్లు అర్జున్ కు ఏమైనా కన్ను పోయిందా కాళ్లు పోయాయా చేతులు పోయినాయి కిడ్నీ పోయిందా ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తొక్కిసలాటలు ఒక తల్లి చనిపోయింది కొడుకు బ్రెయిన్డెడ్ తో ఆసుపత్రిలో ఉన్నాడు, ఒక్కరైనా పరామర్శకు వెళ్లి వచ్చారా అని ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. రెండవ తేదీన అనుమతి కోసం థియేటర్ వాళ్లు దరఖాస్తు చేసుకుంటే సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు బయటికి వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అనుమతి ఇవ్వడం లేదని మూడున్న పోలీసులు థియేటర్ వాళ్లకు లేఖ రాయనున్నారు. పోలీసుల దరఖాస్తు తిరస్కరించిన నాలుగవ తేదీన రాత్రి 9:30 సమయంలో వాహనం రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్కు వచ్చారన్నారు

## బాత్రూమ్ గోడను టచ్ చేయగా వింత శబ్దం..పగులగొట్టి చూస్తే బంగారం నిధి.



ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22 : సోషల్ మీడియాలో అనేక రకాల వింత వీడియోలు, విచిత్ర సంఘటనలకు సంబంధించిన వీడియోలు ప్రతినిత్యం వైరల్ అవుతుంటాయి. అలాంటిదే తాజాగా ఓ వింత వీడియో వైరల్ అవుతోంది. ఇందులో ఓ ఇంటి బాత్రూమ్ గోడ టైల్స్ పగలగొట్టి చూడగా బంగారు నాణేల వర్షం కురిసింది. ఇది చూసిన నెటిజన్లు ఆశ్చర్యంతో నోరెళ్ల బెట్టి చూస్తున్నారు. ఇదేలా సాధ్యం అంటూ ప్రజలు కామెంట్ల వర్షం. కురిపిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే. వైరల్ వీడియోలో ఓ వ్యక్తి బాత్రూంలో టైల్స్ వేసి ఉన్న ఓ గోడను సుతీ తీసుకుని పగులగొడుతుంటాడు. టైల్స్ను పగులగొట్టి చూడగా లోపల వారికి కళ్లు జిగేల్మనిపించే దృశ్యం కనిపించింది. గోడలోపలలోపల వారికి కళ్లు జిగేల్మనిపించే దృశ్యం కనిపించింది. గోడలోపల ఓ ఐరన్ బాక్స్ లాంటిది కనిపించింది. అందులో నుంచి బంగారు కాయిన్స్ కిందపడ్డాయి.. దానిని చూడగానే ఆ వ్యక్తి ఒక్కసారిగా షాక్ అవుతాడు. మరింత వెడల్పుతో గోడకు ఉన్న టైల్స్ ను అన్ని తొలగించి ఆ పెట్టెకు లాక్ ఉండడంతో పాటూ దానిపై నంబర్లు కూడా ఉన్నాయి. అతి కష్టం మీద అతను దాన్ని బయటకు తీసి నేలపై పడేశాడు. ఎలాగోలా దాన్ని పగుల గొట్టాడు. లోపల కరెన్సీ నోట్లు కూడా కనిపిస్తున్నాయి. ఎట్టకేలకు పెట్టె తలుపు తెరిచి చూడగా అందులో కరెన్సీ నోట్లు, బంగారు, వెండి ఆభరణాలు, ఫొటో, మొబైల్ ఫోన్ ఉన్నాయి. అదనంగా, మరొక చిన్న పెట్టెను పగలగొట్టడం వల్ల వజ్రాలు, నగదు, చిన్న తుపాకీ లభిస్తుంది.

# పార్లమెంటు చిన్న పోయింది



మొదటి పేజీ తరువాయి : పాత పార్లమెంటు భవనం నుంచి కొత్త భవనంలోకి కిందటేడాడిది మే నెలలో మారినప్పుడు అదొక ఉద్వేగ భరిత దృశ్యమైంది కొత్త సభ కొత్త కొలువు కొత్త నడత కొత్త సందేశం ఇవే అందరి మధ్యలో మిగిలాయి. సహజ సిద్ధమైన ప్రజాస్వామ్య పవనాలను ఆస్వాదించవచ్చు అనిపించింది. కొత్త ఆదర్శమైన సభ సాంప్రదాయాలు నిల్పకపోయినా పాత సభ సాంప్రదాయాలను తూచి తప్పకుండా పాటిస్తున్నారని ఆశ అన్ని వైపులా మోహరించింది కానీ మారింది భవనం మాత్రమే తప్ప ప్రజా ప్రతినిధులు మనోగతం కాదని మొదటి సమావేశాలలో నుంచి తెలిసిపోయింది ఇక తాజాగా ముగిసిన శీతాకాల సమావేశాలు భవిష్య దర్శనాన్ని ఇచ్చాయి. ముఖ్యంగా గురువారం పార్లమెంటు ఆవరణలో జరిగిన సంఘటనలు వీధికొట్లాడులకు ఏమాత్రం తక్కువ కాదని తెలిశాక సగటు పౌరుడికి ప్రజాప్రతినిధుల మీద ఎలాంటి భావం ఏర్పడుతుంది ఆందోళన కలిగించే అంశమే. సభల్లో నిరసనలు నినాదాలు ప్రతిధ్వనులు సభ విలువల పార్లమెంటు ఆవరణలో ప్రకారణలతో ధర్నాలు విపక్షాల నిత్య కృత్యమై పోటాపోటీగా అధికారపక్ష సభ్యులు సైతం రంగంలోకి దిగి ఒకరినొకరు అడ్డగింపులతో తోపులాటలతో గాయాల పాలై అపస్తులు చేయడం ఈ దృశ్యాల కర్త కర్మ క్రియ సాక్షాత్తు పార్లమెంటు సభ్యులయి ఇంకేంటి దారి అసలు చట్టసభలో చట్టాలు చేయాల్సిన సభ్యులు ఇలా నిరసనలకు ధర్నాలకు బాహా బాహీలకు దిగాల్సిన అవసరం ఏమొచ్చింది అన్నది మౌలిక ప్రశ్న. పార్లమెంటు నుంచి వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ల వరకు చట్టసభల కార్యకలాపాల విషయంలో సామాన్య ప్రజల్లో ఇప్పటికే తీవ్ర అసంతృప్తి నెలకొని ఉన్న మాట నిజం. పార్లమెంటు తాజా ఘర్షణలు అందుకు పరాకాష్ట. ఆదాని ముడుపుల వ్యవహారంపై అమెరికాలో ఎఫ్ఐఆర్ నమోదైన నేపథ్యంలో ఇండియా కూటమి ఆ అంశాన్ని పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలి రోజు నుంచి ప్రాధనాష్టంగా సంబంధించి ఆదాని మోడీ ప్రకార్డులు టీ షర్టులతో అధికార పార్టీతో అసహనం రేకెత్తించేందుకు శతవిధాల ప్రయత్నించింది. అందుకు ప్రతిక సభల్లో ప్రతిపక్ష వినిపించకుండా సాధ్యమైనంతవరకు పాలక పక్షం అడ్డుపడింది. అలా మొదలై ఒకదాని వెంట మరొకటి ఆద్యంలా తోడవుతూ ఉభయ సభలు చట్టసభల్లా కాకుండా యుద్ధభూమిలా మారాయి ఇరుపక్షాలు వ్యూహ ప్రతి వ్యూహాలుగా వేదికగా నిలిచాయి. రాజ్యాంగ వర్జోత్సవ వేల పార్లమెంటు ప్రత్యేక సమావేశం పెట్టి రాజ్యాంగపు ప్రభావాన్ని కీర్తించిన మరునాటి నుంచి అదే రాజ్యాంగం మీద మళ్లీ ఉభయ సభల్లో వివాదం చెలరేగింది. లోక్సభలో రెండు రోజుల చర్చకు ప్రధాని మోడీ సమాధానమిస్తూ నెహ్రూ హయాం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి చేసిన ద్రోహం గురించి మాట్లాడారు. నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ వరకు తూర్పార పట్టడానికి మోడీ ఆ సందర్భాన్ని సద్వినియోగం చేసుకున్నారు ఆ తర్వాత రెండు రోజులపాటు రాజ్యసభలో చర్చ జరిగింది. మళ్లీ అదే రచ్చ అక్కడ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముగింపు ప్రసంగం చేశారు. అది తీవ్ర వివాదాస్పదమైంది. కాంగ్రెస్ మాటిమాటికి అంబేద్కర్ పేరు వల్లించడం ఫ్యాషన్ అయిపోయిందని ఆయన ఒక వరవడిలో చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి కొత్త హస్తు ఆయన మీద హక్కుల తీర్మానం నోటీస్ ఇవ్వడానికి దారితీసింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు గడిచిన తర్వాత ఈ వాద ప్రతిపాదాలు కేవలం రాజకీయ ప్రయోజనాలకు తప్ప సమాజానికి ఎలాంటి ఉపయోగం ఉండదని సామాన్యులు భావిస్తున్నారు. చివరకు వజ్రోత్సవ సభల్లో ప్రస్తావించిన అంశాలు సైతం కొత్త తరాలకు ఇచ్చిన సరికొత్త సందేశం ఏమీ లేదన్న పెదవి విరుపులు అసంగతం కావు. మధ్యలో ఒక సందర్భంలో రాజ్యసభలో చైర్మన్ జగదీప్ ధన్కడ్ అభిశంషను తీర్మానం కూడా పెట్టారు. దీన్నిబట్టి అత్యున్నత చట్టసభల్లో ఉద్వేగాలు ద్వేష భావాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది రాజ్యసభ అయినా లోక్సభ అయినా సభాక్షిస్తానం మీదే అభిశంషణ హస్తం ప్రయోగించడం సాధారణ విషయం కాదు. అధికార పక్షానికి విభక్షానికి మధ్య ఈర్ష ద్వేషాలు సభ దీక్ష స్థానానికి విపక్షానికి మధ్య అపనమ్మకాలు విరసి సభల్లో అవిశ్వాసపు వాతావరణానికి కారణమవుతున్నాయి.

## ఫ్రెండ్స్కు పార్టీ అంటూ తల్లిపాలు తాగించిన మహిళ.



ఐ ఎన్ బి టైమ్స్ డిసెంబర్ 22 : ఆ తర్వాత ఏం జరిగిందంటే.. ఆంధ్ర ప్రదేశ్ విదేశాలలో క్రిస్మస్ వేడుకలు జోరందుకున్నాయి. నెల రోజుల ముందుగా అక్కడ క్రిస్మస్ సంబరాలను వైభవంగా జరుపుకుంటారు. తెలంగాణ అలాంటి వేడుకలకు సంబంధించి ఆస్ట్రేలియా నుండి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జాతీయం ఇందులో కొంతమంది క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్నారు. ఈవీడియోలో సముద్రం మధ్యలో పడవలో తన స్నేహితులతో కలిసి వినోదం వార్తలు క్రిస్మస్ను పార్టీ జరుపుకుంటున్న ఓ లేడీ ఇన్ ఫ్లూయెన్సర్ కూడా ఉన్నారు. క్రిస్మస్ పార్టీ సందర్భంగా ఆమె తన స్నేహితులకు తల్లి పాలు తాగించి, ఈ క్రిస్మస్ వేడుకను మరింత గుర్తుండిపోయేలా చేసింది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. చాలా మంది ఈ వీడియో స్పందించారు. అనే ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయబడింది. వీడియోలో, సారా మొదట తల్లి పాలను తీసేందుకు మెషిన్ సాయం తీసుకుంది. బాటిల్లో పాలు తీసి తన ఫ్రెండ్స్లో ఒకరికి ఇస్తుంది. కొంచెం తాగిన వారు ఓహ్ అని రియాక్షన్ ఇవ్వటం వీడియోలో కనిపించింది. ఆ తర్వాత మరో ఫ్రెండ్కి ఆ పాలు ఇస్తారు. ఆమె కూడా కొద్దిగా తాగుతుంది. కానీ అక్కడ ఉన్న సారా భర్త ఒక బిడ్డ పాలు తాగడానికి నిరాకరించారు. కానీ, వీడియో మాత్రం నెట్టింట తెగవైరల్ గా మారి చక్కర్లు కొడుతోందిసంబరాలను వైభవంగా జరుపుకుంటారు. తెలంగాణ అలాంటి వేడుకలకు సంబంధించి ఆస్ట్రేలియా నుండి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జాతీయం ఇందులో కొంతమంది క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్నారు. ఈవీడియోలో సముద్రం మధ్యలో పడవలో తన స్నేహితులతో కలిసి వినోదం వార్తలు క్రిస్మస్ను పార్టీ జరుపుకుంటున్న ఓ లేడీ ఇన్ ఫ్లూయెన్సర్ కూడా ఉన్నారు. క్రిస్మస్ పార్టీ సందర్భంగా ఆమె తన స్నేహితులకు తల్లి పాలు తాగించి, ఈ క్రిస్మస్ వేడుకను మరింత గుర్తుండిపోయేలా చేసింది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. చాలా మంది ఈ వీడియో స్పందించారు. అనే ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయబడింది. వీడియోలో, సారా మొదట తల్లి పాలను తీసేందుకు మెషిన్ సాయం తీసుకుంది. బాటిల్లో పాలు తీసి తన ఫ్రెండ్స్లో ఒకరికి ఇస్తుంది. కొంచెం తాగిన వారు ఓహ్ అని రియాక్షన్ ఇవ్వటం వీడియోలో కనిపించింది. ఆ తర్వాత మరో ఫ్రెండ్కి ఆ పాలు ఇస్తారు. ఆమె కూడా కొద్దిగా తాగుతుంది. కానీ అక్కడ ఉన్న సారా భర్త ఒక బిడ్డ పాలు తాగడానికి నిరాకరించారు. కానీ, వీడియో మాత్రం నెట్టింట తెగవైరల్ గా మారి చక్కర్లు కొడుతోంది

## రోడ్డుపై 8 పల్టీలు కొట్టిన కారు.. తాపీగా కారు దిగి 'టీ' అడిగారు



ఐ ఎన్ బి టైమ్స్ రాజస్థాన్, డిసెంబర్ 22: అనుకుంటాంగానీ.. కాలం కలిసొస్తే పాము కరిచినా బతకొచ్చు. కలిసిరాకపోతే చెప్పు కరిచినా టపాకట్టేస్తారు. అలాంటి సంఘటనే ఇది. ఈ కారు రోడ్డుపై హాలీవుడ్ మువీ రేంజ్లో పల్టీలు కొట్టింది. రోడ్డంతా దుమ్ముదుమ్ముగా లేచిపోయింది. ఆనక పక్కనే ఉన్న ఓ గేటుపై ల్యాండ్ అయ్యింది. అయితే అందులో ఉన్న ఐదుగురికి ఒక్క దెబ్బ కూడా తగలక పోవడం వింతల్లో వింత. అంతేనా.. వీరంతా ఎలాగోలా కారుదిగి పక్కనే ఉన్న దుఖాణంలోకెళ్లి 'అన్నా ఛాయ్..!' అంటూ ఓ కేకవేశారు. చుట్టుపక్కనున్నోళ్లంతా నోరెళ్లబెట్టి చూడసాగారు. ఈ సంఘటన రాజస్థాన్లో బీకానేర్ సమీపంలోశుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. తాజా వార్తలు పాలిటిక్స్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాజస్థాన్లోని శుక్రవారం రాత్రి ఐదుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్న ఎరీవీలో కారు నాగౌర్ నుంచి బీకానేర్కు బయల్దేరారు. అబ్బో వీరి వేగం చూస్తే గాలి కూడా దడుసుకుంటుంది. అంత వేగంగా నడుపుతున్న వీరి కారు బీకానేర్ సమీపంలో మార్గమధ్యంలో ఓ మూలమలుపు వద్ద ఒక్కసారిగా అదుపు తప్పింది. క్షణాల్లో కారు రోడ్డుపై ఎనిమిది సార్లు పల్టీలు కొట్టింది. అనంతరం ఓ కార్ల షోరూం గేటుపై బోల్తాపడి.. అక్కడే ల్యాండ్ అయ్యింది. ఈ ప్రమాదంలో కారు తుక్కు తుక్కు అయ్యింది. అయితే కారులో ఉన్న వారికి మాత్రం ఎవరికీ గాయాలు కాకపోవడం విశేషం.ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ టీవీ పుటేజీలో రికార్డయ్యాయి. కారు పల్టీలు కొడుతున్న సమయంలో అందులో నుంచి డ్రైవర్ బయటకు దూకేశాడు. కారు దానికదే ఆగిపోవడంతో మిగతా నలుగురు ప్రయాణికులు దిగారు. ఈ ఊహించని ప్రమాదం తర్వాత ఈ ఐదుగురి వింత ప్రవర్తన ఇంకా ఆశ్చర్యం కలిగించింది. పక్కనే ఉన్న కార్ల షోరూం లోపలికి నడుచుకొంటూ వెళ్లి.. అన్నా మాకు కొంచెం చాయ్ ఇసా అని అడిగారు. చాయ్ మాత్రమే ఏమిటీ!.. వీళ్లకు భూమ్మీద చాలా నూకలు కూడా మిగిలున్నాయనిపిస్తుంది.. ఈ వీడియో చూస్తే అవగింజ అదృష్టం ఉంటే బాగుండు అని అందరూ అనుకుంటారు. వీరికి ఏకంగా గుమ్మడి పండంత ఉన్నట్లు ఉంది. చూడబోతే.ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ టీవీ పుటేజీలో రికార్డయ్యాయి. కారు పల్టీలు కొడుతున్న సమయంలో అందులో నుంచి డ్రైవర్ బయటకు దూకేశాడు. కారు దానికదే ఆగిపోవడంతో మిగతా నలుగురు ప్రయాణికులు దిగారు. ఈ ఊహించని ప్రమాదం తర్వాత ఈ ఐదుగురి వింత ప్రవర్తన ఇంకా ఆశ్చర్యం కలిగించింది. పక్కనే ఉన్న కార్ల షోరూం వీళ్లకు భూమ్మీద చాలా నూకలు కూడా వీళ్లకు భూమ్మీద చాలామిగిలున్నాయనిపిస్తుంది.. ఈ వీడియో చూస్తే అవగింజ అదృష్టం ఉంటే బాగుండు అని అందరూ అనుకుంటారు. వీరికి ఏకంగా గుమ్మడి పండంత ఉన్నట్లు ఉంది. చూడబోతే. మాకు కొంచెం చాయ్ ఇస్తావా? అని అడిగారు. చాయ్ మాత్రమే ఏమిటీ!.. వీళ్లకు భూమ్మీద చాలా నూకలు కూడా మిగిలున్నాయనిపిస్తుంది.. ఈ వీడియో చూస్తే అవగింజ అదృష్టం ఉంటే బాగుండు అని అందరూ అనుకుంటారు. వీరికి ఏకంగా గుమ్మడి పండంత ఉన్నట్లు ఉంది. చూడబోతే.

## శాసనసభ సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆశీస్సులతో



ఐ ఎన్ బి టైమ్స్ రాజనగరం డిసెంబర్ 22 : రాజనగరం నియోజకవర్గం శాసనసభ సభ్యులు బత్తుల బలరామకృష్ణఆశీస్సులతో కోరుకొండ గ్రామపంచాయితీ ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో పలు చోట్ల నీటి ట్యాంకులు, సిసి డ్రెయిన్లు, సిసి రోడ్లు ఈరోజు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమం కి గ్రామ ప్రెసెడెంటు , వైస్ ప్రెసెడెంటు, వార్డు నెంబర్లు జనసేన నాయకులు మరియు టీడీపీ నాయకులు బీజేపీ నాయకులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆస్పత్రి బిల్డింగ్ను ఢీకొని కుప్పకూలిన హెలికాప్టర్.. నలుగురు మృతి!



ఐ ఎన్ బి టైమ్స్ తుర్కియేలో డిసెంబర్ 22: ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. వైద్యులతో బయలుదేరిన ఓ అంబులెన్స్ హెలికాప్టర్ కూలిపోయింది. టేకాఫ్ అయిన కాసేపటికే పక్కనే ఉన్న ఆసుపత్రి భవనాన్ని ఢీకొట్టి కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లతో సహా మొత్తం నలుగురు మృతి చెందారు. ముస్లి ప్రావిన్షియల్ గవర్నర్ ఇద్రిస్ అక్బియిక్ తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కియేలోని అంతల్యా ప్రావిన్సులో ఉన్న ఓ రోగిని ఆసుపత్రికి చెందిన వైద్యులు హెలికాప్టర్లో బయలుదేరింది. ఇద్దరు పైలట్లు, ఓ తీసుకువచ్చేందుకు ముగ్లా ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్కు వైద్యుడు, మరో వైద్య సహాయకుడు ఉన్నారు. అయితే అదే సమయంలో అక్కడ విపరీతమైన పొగ మంచు కురుస్తుంది. దీంతో హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న క్రమంలో పక్కనే ఉన్న ఆసుపత్రి భవనం నాలుగోఅంతస్తును ఢీకొట్టింది. అదీంతో హెలికాప్టర్నేలకూలింది. ఈ ఘటనలో అందులో ఉన్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. దట్టమైన పొగమంచు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు అక్బియిక్ చెప్పారు. ప్రమాద కారణాలను అధికారులు దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఓ తీసుకువచ్చేందుకు ముగ్లా ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్కు వైద్యుడు, మరో వైద్య సహాయకుడు ఉన్నారు. అయితే అదే సమయంలో అక్కడ విపరీతమైన పొగ మంచు కురుస్తుంది. దీంతో హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న క్రమంలో పక్కనే ఉన్న ఆసుపత్రి భవనం నాలుగోఅంతస్తును ఢీకొట్టింది. అదీంతో హెలికాప్టర్నేలకూలింది. ఈ ఘటనలో అందులో ఉన్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. దట్టమైన పొగమంచు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు అక్బియిక్ చెప్పారు. ప్రమాద కారణాలను అధికారులు దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

